

నూతన సంవత్సరం సందర్భంగా చార్మినార్ వద్ద కేక్ కట్‌చేసిన నగర సిపి సివి ఆనంద్, పోలీసు అధికారులు



హైదరాబాద్ వార్త

# బంజారాహిల్స్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## అక్కడికక్కడే ఇద్దరు దుర్మరణం



హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త : నూతన సంవత్సరం తొలి రోజు నగరంలో విషాదం చోటుచేసుకుంది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 3లో ఆదివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి పంజాగుట్ట వైపు వెళ్తున్న టీఎస్ 07 ఎక్స్ 5195 నంబరు గల కారు రాయర్ టిఫిన్ సెంటర్ వద్ద డివైడర్‌ను ఢీకొని అదుపు తప్పింది. ఈ క్రమంలో మరో రెండు కార్లను ఢీకొట్టింది. అదే సమయంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ, మరో వ్యక్తిని బలంగా ఢీకొనడంతో వారు గాల్లోకి ఎగిరి కిందపడి అక్కడికక్కడే మృతిచెందారు. మృతులను పోలీసులు గుర్తించారు. మృతురాలు మహిళ భీమవరంకు చెందిన ఈశ్వరిగా గుర్తించారు. మరో మృతుడు రావులపాలెంకు చెందిన శ్రీనివాస్‌గా గుర్తించారు. ఇంద్రనగర్‌లో నివాసం ఉంటున్న ఈశ్వరి.. ఇళ్లల్లో చిన్న పాటి పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతోంది. తెల్లవారు జామున రాయల్ టిఫిన్స్ వద్ద కారు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈశ్వరి, శ్రీనివాస్ రావుల మృత దేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పటించారు. ప్రమాదానికి కారణమైన వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితు డు మద్యం తాగి వాహనం నడిపినట్లు పోలీసులు గుర్తించారు. కాగా, ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయట పడిన నిందితులు ప్రణవ్, వర్ధన్‌రావు.. ఇద్దరు మణిపాల్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుతున్నారు. ప్రణవ్ తండ్రి డెంటిస్ట్ అని, వర్ధన్ తండ్రిది చిన్న పాటి బిజినెస్ అని పోలీసులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్టీసి బస్సు ఢీకొని భార్య, భర్తలు దుర్మరణం

కంటోన్మెంట్, జనవరి 1 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో భార్య, భర్తలు దుర్మరణం పాలైన సంఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్‌లోని బంగల్‌పేట్ ప్రాంతానికి చెందిన తులసీ దాస్ (65) రాజమణి (62) అనే ఇద్దరు భార్య, భర్తలు ఇద్దరు ఆదివారం ఉదయం బోయిన్‌పల్లి చౌరస్తాలో నడుచుకుంటూ రోడ్డు దాటుతుండగా జీడిమెట్ల డిపోకు చెందిన బస్ నెం ఏపి 29జెడ్ 2608 రూట్ నెంబర్ 263 సీ నెంబర్ గల బస్ సూరారం నుంచి బోయిన్‌పల్లి చౌరస్తా మీదుగా సికింద్రాబాద్ వైపు వెళ్తున్న బస్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. కాగా ఆర్టీసి బస్ డ్రైవర్ నరహరి నిర్లక్ష్యంతోనే భార్య, భర్తలు ఇద్దరు మృతి చెందారని స్థానికులు తెలిపారు. కేసును ఇన్‌స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో ఎస్‌ఐ యుగంధర్ దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డుప్రమాదంలో దుర్మరణం చెందిన భార్య, భర్తలు (పాతచిత్రం)

# భాగ్యలక్ష్మి మందిరంలో పూజలు నిర్వహించిన గవర్నర్ తమిళిసై



చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్. తమిళిసై సౌందర రాజన్ నూతన సంవత్సరంగా ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరాన్ని సందర్శించారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు మందిరం కమిటి ప్రతినిధులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారికి గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. హైదరాబాద్ పాతబస్తీకి గవర్నర్ విచ్చేసిన సందర్భంగా చార్మినార్ పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

# పాతబస్తీ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణంలో బిఆర్‌ఎస్, ఎంఐఎంవి డ్రామాలు

## మాజీ మంత్రి మహ్మద్ షబ్బీర్ అలీ



చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రులు మహ్మద్ షబ్బీర్ అలీ, డాక్టర్.జి.చిన్నారెడ్డి

చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో మెట్రోరైలు ప్రాజెక్టు నిర్మాణ విషయంలో రాష్ట్రంలోని బిఆర్‌ఎస్ ప్రభుత్వం, ఎంఐఎం పార్టీలు కలిసి డ్రామాలు ఆడుతున్నాయని మాజీ మంత్రి మహ్మద్ షబీ ్బర్ అలీ అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముజీబుల్లా ఆధ్వర్యంలో మూసాబౌలి ప్రాంతంలో ఏర్పాటు చేసిన చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి మహ్మద్ షబ్బీర్ అలీ ఆదివారం మాజీ మంత్రి డాక్టర్. జి.చిన్నారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ఎంఐఎం శాసన సభ్యులు పాతబస్తీలోని మెట్రో రైలు ప్రాజెక్టు విషయమై ఎనిమిది సార్లు అడగగా ముఖ్య మంత్రి ఎనిమిది సార్లు సమాధానం చెప్పారని, ఈ రెండు పార్టీలు కలిసి మెట్రోరైలు ప్రాజెక్టు నిర్మాణ విషయం లో డ్రామాలు ఆడుతున్నాయని తెలి పారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లోనే రాష్ట్రం అన్ని రంగాలలోను అభివృద్ధి చెందిందని ఆయన తెలియజేశారు. పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీకి చెందిన సీనియర్ల నాయకుల సలహాలను తీసుకుని పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం యువ నాయకులు పాటు పడాలని ఆయన తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముజీబుల్లాను చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జిగా నియమిస్తున్నామని మాజీ మంత్రి మహ్మద్ షబ్బీర్ అలీ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్. జి. చిన్నారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉజ్మా సాకీరా, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంటెస్ట్ ఎంపి ఫిరోజ్ ఖాన్, హైదరా బాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సమీర్ వాలి యుల్లా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముజీబుల్లా షరీఫ్, జి.కన్నయ్య లాల్, ముజాహిద్ హుస్సేన్, కె.ప్రభాకర్‌రెడ్డి, అస్లాం ఉల్లా షరీఫ్, రాజుయాదవ్, తిరుపతి చందూతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అనాథ పిల్లల హక్కుల కోసం పోరాటం చేస్తా : మంద కృష్ణ మాదిగ



కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, పర్వతాలు తదితరులు

చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త : పాతబస్తీ దూద్‌బౌలి ఆశ్రిత్ హోంలోని బాలికలకు ఆదివారం దుప్పట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ అనాథ బాలికలకు ఆర్ఫన్ సర్టిఫికెట్లు ఇప్పించటానికి అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. అనాథ పిల్లల హక్కుల కోసం తన వ ంతు శాయ శక్తుల పాటు పడతానని ఆయన తెలియజేశారు. నూతన సంవత్సరం సందర్భంగా అశ్రిత్ హోం కోఆర్డినేటర్ పర్వతాలు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అనాథ పిల్లల హక్కుల పరిరక్షణ కమిటి అధ్యక్షులు వెంకటయ్య, ఉస్మానియా విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ శంకర్, అశ్రిత్ హోం ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోఆర్డినేటర్ పర్వతాలు, హోం సిబ్బంది పాల్గొన్నారు.

# చుక్కేసి.. చిక్కారు

## మందుబాబులకు షాకిచ్చిన పోలీసులు

## పోలీసులు ఎంత హెచ్చరించినా మారని డ్రంకన్ డ్రైవర్లు

వెల్లువెత్తిన మద్యం అమ్మకాలు.. కొత్త సంవత్సరంలో మందుబాబులు పండగ చేసుకున్నారు. నగరంలో రికార్డు స్థాయిలో లిక్కర్ అమ్మకాలు జరిగాయి. ప్రతి ఏడాది డిసెంబరు 31వ తేదీ రాత్రి మద్యం వెల్లువలా ప్రవహిస్తుంది. ఈసారి కూడా అందుకు మినహాయింపు కాదు. 2023 సంవత్సరానికి స్వాగతం చెప్పే క్రమంలో నగరంలో మందుబాబులో వైన్ షాపులకు, బార్లకు క్యూకట్టారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.215.74 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. అందులో ఒక్క హైదరాబాద్‌లో రూ.37.68 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. కొత్త సంవత్సరం సందర్భంగా డిసెంబరు 31వ తేదీ అర్థరాత్రి 12 గంటల వరకు మద్యం అమ్మకాలకు అనుమతి ఇచ్చారు. బార్లకు రాత్రి ఒంటిగంట వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో భారీగా మద్యం అమ్మకాలు జరిగాయి.

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త : చుక్కేసి బండి ఎక్కారో.. చుట్టేస్తామని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసులు ఎంత వారించినా డ్రంకన్ డ్రైవర్లు పెడచెవిన పెట్టారు. న్యూఇయర్ పురస్కరించుకొని గ్రేటర్‌లో మద్యం విక్రయాలు రికార్డు స్థాయిలో జరిగాయి. న్యూ ఇయర్ వేళ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కూడా అలాగే నమోదయ్యాయి. మద్యం తాగి వాహనాలు నడపొద్దని పోలీసులు ఎంతగా హెచ్చరించినా మనోళ్లు పెడచెవిన పెట్టారు. నగర పరిధిలో శనివారం అర్థరాత్రి వరకు 3,146 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. అధికంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1,528 కేసులు నమోదయ్యాయి. అలాగే హైదరాబాద్‌లో 1,258, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 360 కేసులు నమోద య్యాయి. మోతాదుకు మించి మద్యం సేవించి వాహనాలు నడిపే వాళ్ల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించారు. శ్వాస విశ్లేషణ పరీక్షలు నిర్వహించి మోతాదుకు మించి మద్యం సేవించినట్లు తేలగానే వెంటనే వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. మూడు కమిషనరేట్ల పరిధిలో పోలీసులు 265 బృందాలుగా ఏర్పడ్డారు. పలుచోట్ల తనిఖీలు నిర్వహించి, ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, ఎస్ఆర్‌నగర్, సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆయా పోలీస్‌స్టేషన్లలో పనిచేసే బదిలీపై వెళ్లిన సిఐలను సైతం తనిఖీల కోసం పిలిపించారు. జూబ్లీహిల్స్‌లో కారు బీభత్సంలో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. బోయి న్‌పల్లిలో ఆర్టీసి బస్సు ఢీకొని భార్యభర్తలు ఇద్దరు మృతి చెందారు. రెండు మూడు ఘటనలు మినహా వేడుకలు ప్రశాంతంగానే ముగిశాయి. కాగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ట్రాఫిక్ నిబంధ నలు ఉల్లంఘించిన వారికీ ట్రాఫిక్ పోలీసులు షాకిచ్చారు. డిసెంబరు 31న అర్థరాత్రి మందు తాగి ట్రాఫిక్ పోలీసులకు చిక్కిన మందుబాబులకు మైండ్ బ్లాక్ అయ్యే న్యూస్ చెప్పారు. మొత్తం నగర వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 5,819 వాహనదారుల లైసెన్స్‌లు రద్దు చేసినట్లు ప్రకటించారు. మద్యం సేవించి వాహనం నడిపి పోలీసుల కు పట్టుబడ్డ వారి వాహనాల లైసెన్సులను రద్దు చేసినట్లు తెలిపారు.

# బల్కంపేట అమ్మవారిని దర్శించుకున్న మంత్రి

సంజీవరెడ్డి నగర్, జనవరి 1, ప్రభాతవార్త : నూతన ఆంగ్ల సంవత్సరాది సంద ర్భంగా మంత్రి తల సాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆది వారం బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యే క పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఆలయ పండితులు పూర్ణ కుంభం తో ఘనస్వాగతం పలికారు. ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదలు అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ దేశ, రాష్ట్ర ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాన రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, ఈ సంవత్సరం కూడా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు పాడి పంటలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలన్నా రు. ప్రభుత్వం దశలవారిగి లక్షా ఇరవై వేల ఉద్యోగాల భర్తీ చేస్తుందని నిరుద్యోగ యువతకు నూతన సంవత్సర కానుకగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బల్కంపేట ఆలయ చైర్మన్ సాయిబాబాగౌడ్, ఈఓ ఎస్.అన్నపూర్ణ, బిఆర్‌ఎస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ తలసాని సాయికిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఘన సత్కారం**

నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురష్కరించుకుని ఆదివారం రాష్ట్రమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆయన నివాసం వద్ద బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం పాలకమండలి సభ్యులు కాసాని సహదేవ్‌గౌడ్, ముచ్చర్ల ఆంజనేయులు యాదవ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పుట్టాల శేఖర్, నారాయణ రాజు, బల్కంపేట ఆలయ సిబ్బంది భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నుమాయిష్‌ను ప్రారంభించిన మంత్రులు



మంత్రులు టి.హారీష్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లను కలిసిన బిఆర్‌ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్

అఫ్జల్‌గంజ్, జనవరి 1 ప్రభాత వార్త: నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ప్రారంభమైన నుమా యిష్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రులు, సొసైటి అధ్యక్షులు మంత్రులు టి. హారీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను గోషామహల్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ నాయకులు మునుకుంట్ల ఆనంద్‌కు మార్‌గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా పూల బోకెను అందచేశారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జి.నందుకుమార్, మైనార్టీ అధ్యక్షులు అహ్మద్, మహమ్మద్‌సాత్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పుస్తకాల పండుగ.. వేలాదిగా తరలివచ్చిన పుస్తక ప్రియులు

ధర్నాచౌక్, జనవరి 1, ప్రభాతవార్త: పదకొండు రోజుల పాటు పిల్లలు, పెద్దలు, రచయితలు, కవులు, ప్రజా ప్రతినిధులు, సామాజికవేత్తలతో ఎంతో సందడిగా కొనసాగిన 35వ హైదరాబాద్ నేషనల్ బుక్‌ఫెయిర్ ఆదివారంతో ముగిసింది. ఎన్టీఆర్ స్టేడియం (తెలంగాణ కళాభారతి)లో గతనెల 22 న ప్రారంభమయిన బుక్‌ఫెయిర్ రోజు రోజుకు పుస్తక ప్రియుల మనసును దోచుకుంది అనటానికి నిదర్శనం ప్రతిరోజూ బుక్‌ఫెయిర్‌కు గణనీయంగా పెరుగిన సందర్శకులే. గతంతో పోలీస్తే ఈ సంవత్సరం పుస్తక ప్రదర్శనకు సందర్శకుల సంఖ్య బాగా పెరిగిందని నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

**గాంధీ చెరక ప్రదర్శన:** పుస్తక ప్రదర్శన చివరి రోజు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ చెరక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, బుక్‌ఫెయిర్ అధ్యక్షులు గౌరీశంకర్, సీపీఎం మాజీ ఎంఎల్‌ఏ జూలకంటి రంగారెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, రామానందతీర్థ డైరెక్టర్ కిషోర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనమనేని సాంబశివరావు మాట్లాడుతూ బ్రిటీష్ వారిని పారద్రోలేందుకు గాంధీ చేసిన చెరక ఉద్యమం దేశ ఐక్యతను ఏకం చేసిందని గుర్తుచేశారు. నేడు దేశంలో ప్రజల మధ్య ఐక్యత లేకుండా విభజిస్తున్నారని, గాంధీని మర్చిపోయి, గాడ్సేను ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. యువత పెడదోవ పట్టకుండా ఉండాలంటే పుస్తకాలు చదవాలని, వాస్తవికమైన చరిత్రను అధ్యయనం చేయాలని సూచించారు.

**పుస్తకాలపైనే గూగుల్ ఆధారపడి ఉంది : మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్**

పుస్తకాల పైనే గూగుల్ సైతం ఆధారపడి ఉందని, పుస్తకాలు చదివితేనే గూగుల్ లో ఏదైనా అప్‌లోడ్ చేయగలమని మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ అన్నారు. ఆదివారం బుక్‌ఫెయిర్‌లోని అలిశెట్టి ప్రభాకర్ వేదికపై నిర్వహించిన బుక్‌ఫెయిర్ ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ జీవితం అశాశ్వతం అయినప్పటికీ అక్షరం మాత్రం నక్షత్రం లాగా ఎప్పటికీ నిలిచే ఉంటుందని, అటువంటి అక్షరాలను పొందుపరిచే పుస్తకాలకు ఎప్పటికీ విలువ ఉంటుందని తెలిపారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారని, దీనివల్ల వారికి సమాజం గురించి అవగాహన లేకుండా పోతోందని అన్నారు. సమాజంలో తోటి వారితో ఎలా మెలగాలో కూడా నేటి పిల్లలకు తెలియటం లేదని, తల్లి తండ్రులు పిల్లలను కేవలం ర్యాంకులకే పరిమితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు సమాజంపై అవగాహన కల్పించే విధంగా తెలంగాణ ప్రభుత్వం పలు అంశాలను పాఠ్య పుస్తకాలలో చేర్చే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. ఇటువంటి పుస్తక ప్రదర్శన వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని, ఈ పుస్తక ప్రదర్శనలు తెలంగాణలోని ప్రతి జిల్లాలో ఏర్పాటుచేసే విధంగా నిర్వాహకులు ప్రయత్నిస్తే, ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జూలూరి గౌరీ శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ ముగింపు కార్యక్రమంలో పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ సామా భరత్, ప్రొఫెసర్ నాగేశ్వర్, తెలంగాణ బీసీ కమీషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అయాచితం శ్రీధర్, బుక్‌ఫెయిర్ ఉపాధ్యక్షులు కోయ చంద్రమోహన్, కోశాధికారి రాజేశ్వర్, మేనేజర్ ఆర్.వాసు తదితరులు పాల్గొన్నారు.





గాంధీ చరక ప్రదర్శన ప్రారంభిస్తున్న నేతలు, ముగింపు సభను ఉద్దేసించి ప్రసంగిస్తున్న విద్యాసాగర్

# వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు చిక్కడపల్లి శ్రీవారి ఆలయం సిద్ధం : లక్ష మంది వచ్చే అవకాశం

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: కాగా ధనుర్మాసోత్స వాల్లో భాగంగా 2023 జనవరి 2న ముక్కోటి ఏకాదశి మహోత్స వాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్, సహాయ కమిషనర్ రామాంజనేయులు వివరించారు. 2న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి భక్తులకు వైకుంఠ ద్వారదర్శనం ఉంటుందన్నారు. 2 నుంచి 6వరకు రాపత్తు ఉత్సవాలు, 6న రాత్రి ఏడు గంటలకు నమ్మాళ్వార్ పరమ పదోత్సవం ఉంటుందన్నారు. 11న ఉదయం ఐదున్నర గంటలకు కుడారై ఉత్సవం ఉంటుందని, 14న భోగి పండుగ సందర్భంగా రాత్రి ఏడు గంటలకు గోదా సమేత రంగనాథస్వామి వారి కల్యాణం ఉంటుందని, 15న మకర సంక్రమణ పర్వదినోత్సవం సందర్భంగా ఉత్తరాయ పుణ్యకాలం ఉంటుందన్నారు. 16న కనుమ పండుగ సందర్భంగా ఉదయం 11 గంటలకు గోదాఅమ్మవారి కరినోము ఉత్సవాలుంటాయని, భక్తులందరు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ స్వామివారిని దర్శించి, అమ్మవారిని సేవించి తీర్థప్రసాదాలను స్వీకరించాలన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు. వైకుంఠ ద్వారదర్శనం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయం అధికారులు వెల్లడించారు.

**భారీపోలీసు బందోబస్తు..** వైకుంఠ ద్వారదర్శనాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.సంజయ్‌కుమార్ వివరించారు.

## పోటెత్తిన జనం





ఆదివారం కొత్త సంవత్సరంతో సికింద్రాబాద్ మహంకాళి ఆలయానికి పోటెత్తిన భక్తులు, నెహ్రూ జులాజికల్ పార్కులో కిక్కిరిసిన జనాలు

# తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు : మంత్రి తలసాని



శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి తలసాని కుటుంబ సభ్యులు

బేగంపేట జనవరి 1, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని,ఈ సంవత్సరం కూడా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు పాడి పంటలు, ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఆలయ పండితులు మంత్రి తలసానికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ పండితులు తీర్థ ప్రసాదాలు అందజేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ,రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం దశల వారిగా లక్షా20వేల ఉద్యోగాల భర్తీ చేస్తుందని,నిరుద్యోగ యువతకు నూతన సంవత్సర కానుకగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టిందని,అన్నారు.మంత్రి వెంట మాజీ కార్పోరేటర్ అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్, కిరణ్మయి, ఈఓ మనోహర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

# వకుళాభరణంకు 'బహుజన బంధు' ప్రదానం

సైఫాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: సైఫాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా), తానా ఫౌండేషన్ తొలిసారిగా 'బహుజన బంధు' పురస్కారాన్ని ప్రకటించి తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌కు ఆదివారం ఉదయం రవీంద్రభారతిలో ప్రదానం చేసింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర సాంస్కృతిక శాఖ సారధి ఛైర్మన్ రసమయి బాలకిషన్ ప్రసంగిస్తూ తానా ఒకకొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిందన్నారు. సనాతనంగా వైవిధ్యమైన కళలను పోషించి ప్రదర్శిస్తున్నది బహుజన కళాకారులేనని చెప్పారు. ఇలాంటి మహోన్నతమైన కళారుపాలను ప్రదర్శింపజేసిన వారిని సముచితంగా సత్కరించుకోవడం గొప్పవిషయమన్నారు. డా.వకుళాభరణం లాంటి నిఖార్సైన ప్రతినిధికి బహుజన బంధు పురస్కారం అందజేయడం అమోదయోగ్యమన్నారు. సిఎం కెసిఆర్ కళాలను ప్రోత్సహిస్తున్న తీరు అమోఘమన్నారు. బహుజన బంధు పురస్కారాన్ని అందుకున్న వకుళాభరణం కృష్ణమోహన్ ప్రసంగిస్తూ తానా తనని అవార్డుతో ఘనంగా సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. తొలి నుంచి అంకితాభావంతో కృషి చేయడం తప్ప ఏమి ఆశించలేదన్నారు. తన ప్రాణం ఉన్నంతవరకు బిసిల అభ్యున్నతి కోసం పోరాడతానని స్పష్టం చేశారు.

పురస్కారాలు, పదవులు గౌరవప్రదరంగా రావడం నాజీవితంలో మధుర ఘట్టాలని, తానా సంస్థకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తానా అధ్యక్షుడు లావు అంజయ్యచౌదరి మాట్లాడుతూ కొత్త సంవత్సరం నుంచి కొత్త ప్రక్రియను చేపట్టడంఆనందంగా ఉందన్నారు. ఈ ఏడాది జులైలో అమెరికాలో జరిగే తానా మహాసభలలో కూడా బహుజన కళాకారులకు సముచితంగా గౌరవిస్తామన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశేషంగా కృషిచేసి పద్మశ్రీ పురస్కారాలు పొందిన ప్రముఖులు కిన్నెర మెట్ల మొగిలయ్య, చింతకింది మల్లేశం, ఆచార్య కోలకలూరి ఇనాక్, ఎడ్ల గోపాలరావు, డా.కూటికుప్పల సూర్యారావు, డా.సాయిబాబాగౌడ్, దళవాయి చలపతిరావులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కవి జొన్నవిత్తుల రామలింగేశ్వర్‌రావు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, ప్రపంచ సాహిత్య వేదిక అధ్యక్షుడు డా.ప్రసాద్ తోటకూర, తారా ఆర్ట్స్ అకాడమి అధ్యక్షుడు సంకె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



వకుళాభరణం కృష్ణమోహన్‌కు 'బహుజన బంధు' పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న ప్రముఖులు

## ఘనంగా భీమాకోరేగావ్ 205వ విజయోత్సవ దినం

సైఫాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: భీమాకోరేగావ్ 205వ విజయోత్సవ దినం వేడుకలు ఆదివారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట ఘనంగా జరిగాయి. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భీమా కోరేగాం హీరోస్ శ్యామ్ మనోహర్ నాయకత్వంలో ఏర్పాటు చేసిన 21 ఫీట్ల విజయ స్థూపం ప్రాతీక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్ కవాతు గౌరవ వందనం కార్యక్రమం చేపట్టింది. అనంతరం టి పిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ ఎస్.వరుణ్‌కుమార్, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నేత జి.శంకర్, ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఇడి సర్వ య్య,కె.వినయ్‌కుమార్, సైనిక్‌దళ్ ప్రతినిధులు డి.లక్ష్మయ్య, ఎం.వెంకస్వామి, యాదయ్య మూల భారత మహర్ సైనకుల పాత్ర గురించి వివరించారు. బ్రాహ్మణ పీష్వా రాజ్యాన్ని అంతమొందించి 205 సంవత్సరాలు గడిచిందని వారు గుర్తు చేశారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశస్వామివారిని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఆదివారం తెల్లవారుజామున వీవీఐపీ బ్రేక్‌దర్శన్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయం పునర్‌నిర్మాణ కమిటీ ఛైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, మాజీ ఛైర్మన్‌లు శంకర్‌ముదిరాజ్, శ్రీధర్‌చారి, బిఆర్ఎస్ నేతలు మారిశెట్టి నర్సింగరావు, ఆర్.వివేక్, సాయికుమార్, చంద్రశేఖర్ యాదవ్ తదితరులున్నారు. అనంతరం ఆలయం అధికారులు ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందించారు. తన నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందని అన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యేలా

### కార్యకర్తలు పనిచేయాలి : మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని సికింద్రాబాద్ పూర్వ లోకసభ సభ్యుడు ఎం.అంజన్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. తిరిగి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కార్యర్తలు, నాయకులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నేతలు నూతన సంవత్సరాన్ని పురస్కరాన్ని పురస్కరించుకుని మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్, పూర్వ ఎమ్మెల్సీ రాములు నాయక్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాశం అనీల్‌యాదవ్, మేడి సురేశ్, సురేశ్‌యాదవ్, మొసిన్, భాస్కర్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలి : మాజీ ఎమ్మెల్యే మర్రి

బేగంపేట జనవరి 1, ప్రభాతవార్త : ఈ ఏడాది ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రాష్ట్రంలోని వ్యవసాయ దారులు అందరూ సంతోషంగా ఉండాలని మాజీ ఎన్‌డిఎంఏ ఉపాధ్యక్షులు, సనత్‌నగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు మర్రి శశిధరరెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన సనత్‌నగర్ నియోజకవర్గం ప్రజలకు, రాష్ట్ర ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సనత్‌నగర్ నియోజకవర్గంతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు ఆదివారం బేగంపేట మోతీలాల్ నెహ్రూనగర్ లోని మర్రిశశిధరరెడ్డి కార్యాలయానికి వచ్చి మర్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సనత్‌నగర్ నియోజకవర్గం బేగంపేట ప్రకాశం నగర్ కు చెందిన భాజపా నాయకులు షేక్ గౌస్ మర్రి శశిధరరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మర్రికి పుష్పగుచ్ఛం అందజేసిన గౌస్ ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం గౌస్ మాట్లాడుతూ తనకు మర్రి కుటుంబం ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందని,తన జీవితాంతం వారి కుటుంబానికి రుణపడి ఉంటానన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా నియోజక వర్గంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన మర్రి అభిమానులు ఆయన్ను కలిసి అభినందనలు తెలియజేసారు.

# పాతబస్తీలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ

చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త : పాతనగరంలోని పలు ప్రాంతాలలో ఆదివారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి.చార్మినార్ నియోజకవర్గం సుల్తాన్‌షాహిలో జరిగిన కార్యక్రమంలో చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు శాలువ కప్పి సన్మానించారు. ప్రజలు కలిసి మెలిసి ఐకమత్యంలో ఉత్సవాలను జరుపుకుంటున్నారని లోధీ వెల్లడించారు. సుల్తాన్‌షాహి వాల్మీకి సమాజం ప్రతినిధులు ధర్మేంధర్,బి.దాస్,సర్పరాజ్‌లు పాల్గొన్నారు.

# గొప్ప సాహితీ విశ్వంభరుడు శ్రీనివాసాచార్య

### రమణాచారి ప్రసంశ



గురుపథం చిత్రాన్ని అవిష్కరిస్తున్న డా.కె.వి.రమణాచారి, త్రంలో శ్రీనివాసాచార్య కూడా ఉన్నారు

సైఫాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: కవిత, పద్యం, వ్యాసం, నవల, నాటకం వంటి ప్రక్రియాల్లోనే కాకుండా పార్శి రుబాయిలనను తెలుగుశైలిలో మలిచిన తిరుమల శ్రీనివాసాచార్య తెలుగు సాహితీ విశ్వంభరుడని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా.కె.వి.రమణాచారి కొనియాడారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి సంస్థ నిర్వహణలో డా.తిరుమల శ్రీనివాసాచార్య 85వ జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం రవీంద్రభారతిలో రమణాచారి ప్రసంగించారు. ఈ సందర్భంగా నాగబాల సురేష్‌కుమార్ రూపొందిచిన శ్రీనివాసాచార్య జీవిత విశేషాలకు సంబంధించిన 'గురుపథం' లఘు చిత్రంను రమణాచారి అవిష్కరించగా తెరపై ప్రదర్శించారు. అనంతరం శ్రీనివాసాచార్యను రమణాచారి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర అధ్యయన శీలి, సాహితీలికుడు శ్రీనివాసాచార్యఅని కొనియాడారు. రసమయి అధినేత డా.ఎం.కె.రాము మాట్లాడుతూ మానవత్వం మూర్తిభవించిన శ్రీనివాసాచార్య ప్రవర్థమాన కవులు, రచయితలకు తమ సలహాలు ఇచ్చి ప్రోత్సహించే సౌజన్యశీలుడని ప్రసంసించారు. యువభారతి సాహితీ సాంస్కృతి సంస్థ వ్యవస్థాపకుడు వంగపల్లి విశ్వనాధం, యువభారతి శ్రీనివాసాచార్య చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కర్యాక్రమంలో డాక్టర్ చిన్న కేశవరెడ్డి, నాగబాల సురేష్‌కుమార్, నిర్మాత రాంఫణింద్రరావు, మురళీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న కార్పోరేటర్



అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరం సందర్భంగా హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ ఆదివారం పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత డివిజన్‌లోని ప్రజలు సుఖ శాంతులతో ఆయూరారోగ్యాలతో జీవించాలని, కరోనా మహమ్మారి అంతరించి పోవాలని ప్రార్థిస్తూ పలు దేవాలయా ల్లో పూజలు నిర్వహించారు. అలాగే నారాయణగూడలోని అమ్మవారి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే బాలరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఒక దివ్యాంగుడు చెత్త పేరుకుపోయిందని ఆమెకు ఫిర్యాదు చేస్తే ఈ రోజు ఆదివారం కావడంతో సోమవారం నాడు మున్సిపల్ సిబ్బందితో పరిశుభ్రం చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆమెతోపాటు సేవా కార్యక్రమాల్లో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో బిఆర్ఎస్‌లోకి బిజెపి మహిళామోర్చ రాష్ట్ర నాయకురాలు

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: బిజెపి మహిళామోర్చ రాష్ట్ర పూర్వ కార్యదర్శి, ఫిలింసెన్సార్‌బోర్డు సభ్యురాలు, గాంధీనగర్‌డివిజన్ సీనియర్ నాయకురాలు డాక్టర్ ఎం.విజయలక్ష్మి త్వరలో బిఆర్ఎస్‌లో చేరేందుకు రంగం సిద్ధమైంది. గత కొంతకాలంగా డాక్టర్ విజయలక్ష్మి బిజెపిలో ఇనుమడలేక పార్టీలో దూరంగా ఉంటూ వస్తున్నారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో గాంధీనగర్ డివిజన్ నుంచి బిజెపి టికెట్ ఆశించి, టికెట్ రాకపోవడంతో నాటి నుంచి పార్టీకి దూరంగా ఉంటున్నారు. పార్టీలోచేరిన నాటి నుంచి రాజ్యసభ సభ్యుడు, స్థానిక మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తున్నారు. కాని కార్పొరేషన్ ఎన్నికల అనంతరం ఒక్కసారిగా సీన్‌మారిపోవడం టికెట్ ఆశించి నిరాశకు గురైన విజయలక్ష్మిని పార్టీ అధినాయకత్వం బుజ్జగించే కార్యక్రమాన్ని చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పార్టీలో చేరిన నాటి నుంచి నమ్మకంగా ఉన్న తనకు ఇక గుర్తింపు రాదని గ్రహించి బిఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. పేదల దంతవైద్యురాలిగా పేరును సంపాదించుకున్న డాక్టర్ విజయలక్ష్మి కరోనా సమయంలో వివిధ రకాలుగా సేవా కార్యక్రమాలను నిర్వహించి పేరును సంపాదించుకున్నారు. కాగా విజయలక్ష్మి బిఆర్ఎస్‌లో చేరడంపై ఆ పార్టీ నేతల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతుండగా, ఇందుకు మరింత బలం చేకూర్చే విధంగా చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం వీధిలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా బిఆర్ఎస్ నేతలతో పాటు ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఫోటోలతో ఆమె ఫోటోతో ఫ్లెక్సీలు ప్రత్యక్షమైనాయి.

త్వరలోనే బిఆర్ఎస్‌లో చేరుతున్నా : డాక్టర్ విజయలక్ష్మి

బిఆర్ఎస్‌లో చేరే విషయంపై డాక్టర్ విజయలక్ష్మిని సంప్రదించగా ధృవీకరించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సమక్షంలో రెండు, మూడు రోజుల్లో చేరబోతున్నట్లు ప్రకటించారు.

# 'ఎన్‌టిఆర్ దివ్యస్మృతికి నీరాజనం పేరుతో 'అభినయ కౌశల పారిజాతాలు'

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభినయ గాంధర్వహేల-ఎన్‌టిఆర్-ఘంటసాల పేరుతో అభినయ, నృత్య, సంగీత మకరంద రస ప్రవాహం కార్యక్రమం 2023 జనవరి 2న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించబో తున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత, వ్యాఖ్యానబ్రహ్మ పిఎంకె.గాంధీ వివరించారు. ఈ సందర్భంగా 'ఎన్‌టిఆర్ దివ్యస్మృతికి నీరాజనం పేరుతో 'అభినయ కౌశల పారిజాతాలు' కార్యక్రమంలో నర్తకీమణులు ప్రొఫెసర్ జిఎం.శ్రీదేవి, నాట్యమయూరి పి.ఉషాకుమారి ప్రదర్శన నిర్వహిస్తారని, ఈ కార్యక్రమంలో కొండూరి పద్మావతి బృందం ఆధ్వర్యంలో దాదాపు 300 మందితో విష్ణుసహస్రనామ పారాయణాలు చేస్తారన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, విజన్ సంస్థ ప్రేరణతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర నీటిపారుదల కార్పొరేషన్ ఛైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి, ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి, రాష్ట్ర పోలీసుహౌజింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త తదితరులు



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం బిజెపి నగర కార్యాలయంలో హైదరాబాద్ సెంట్రల్ బిజెపి అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావుకు ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు బిజెవెం ప్రధాన కార్యదర్శి అశ్వంత్ తదితరులు

# ఉచిత మెడికల్ క్యాంపు



మెడికల్ చెకప్ చేయించుకుంటున్న ఇన్స్‌పెక్టర్ ముత్తుయాదవ్

సంజీవరెడ్డి నగర్, జనవరి 1, ప్రభాతవార్త : సయ్యద్ సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సనత్‌నగర్ ఇన్స్‌పెక్టర్ ముత్తు యాదవ్, డివిజన్ బిఆర్స్ పార్టీ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి విచ్చేసి క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా సిరాజుద్దీన్ మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం సయ్యద్ ఇమాముద్దీన్ సాహెబ్ ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్స్ మమత, మంజీత్‌ల సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్జా కలీల్ బేగ్, ఫాసిల్, రాజు, జామీర్‌బేగ్, వీరేష్, హరి పాల్గొన్నారు.

## ప్రజలు ఎల్లప్పుడు ఆనందంగా జీవించాలి


### డిప్యూటీ పద్మారావు గౌడ్



డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసు అధికారులు

అడ్డగుట్ట, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్స రాన్ని పురస్కరించుకొని ఆదివారం సికింద్రాబాద్ అసెంబ్లీ పరిధిలో ఉన్న వివిధ పోలీసుస్టేషన్ల ఇన్స్‌స్పెక్టర్లు, అధికారులు, కార్పోరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పద్మారావు గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పద్మారావును కలిసిన వారిలో గోపాలపురం ఏసీపి నెమలి కంటి సుధీర్, ఆయా పోలీస్‌స్టేషన్ల సిఐలు ఆర్.ఎల్లప్ప, మధులత, తిమ్మప్ప,చిలుకలగూడ సిఐలు పాల్గొని పద్మారావు గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్సవ విగ్రహాలను బహుకరించిన దాతలకు సన్మానం



యూసుఫ్‌గూడ పోచమ్మతల్లి దేవాలయానికి ఉత్సవ విగ్రహాలను బహుకరించిన దాతలను సన్మానిస్తున్న ఆలయ ఛైర్మన్ రమేష్ యాదవ్

యూసుఫ్‌గూడ, జనవరి 1 ప్రభాతవార్త : పోచమ్మతల్లి అమ్మవారి ఆలయంలో రూ.64వేల విలువగల పంచలోహ పోచమ్మతల్లి ఉత్సవ విగ్రహాలను దాతలు అందజేశారు. ఇందుకుగాను ఆదివారం ఉత్సవ విగ్రహాలను అందజేసిన రవికుమార్ కుంటుంసభ్యులు మీరా, కార్తిక్‌లు విగ్రహాలను ఆలయ ఛైర్మన్ వి.రమేష్ యాదవ్‌కు అందజేశారు. విగ్రహ దాతలను ఆలయ ఛైర్మన్ రమేష్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుచ్చారెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# టోర్నమెంట్‌లు క్రీడాకారుల ప్రతిభను పెంచుతాయి



క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు కప్‌లు అందజేస్తున్న బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్

నార్సింగి, జనవరి 1 ప్రభాతవార్త : పోటీలు క్రీడాకారుల ప్రతిభను పెంచేందుకు ఉపకరిస్తాయని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. గంధంగూడ ప్రాతానికి చెందిన సురేష్ జ్ఞాపకార్థం బిఎమ్మార్ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో హైదర్షాకోట్ జట్టు విజేతగా నిలిచింది. మొత్తం 8.జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్ ఆద్యాంతం రసవత్తరంగా జరిగింది. హైదర్షాకోట్ జట్టు, బైరాగిగూడ జట్లు ఫైనల్‌లో తలపడ్డాయి. రసవత్తరంగా సాగుతుందనుకున్న ఫైనల్ మ్యాచ్ సప్పగా, వన్‌సైడ్‌గా ముగిసింది. హైదర్షాకోట్ జట్టు బౌలర్ చిన్నా తను వేసిన మొదటి ఓవర్‌లోనే తొలి 5.బాల్స్‌కు 5.వికెట్లు తీసి బైరాగిగూడ బ్యాటింగ్ నడ్డి విరిచాడు. దీంతో 6.ఓవర్లలోనే ఆలౌట్ అయ్యారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన హైదర్షాకోట్ జట్టు కేవలం 3.ఓవర్లలోనే 3.వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. అనంతరం విన్నర్, రన్నర్ జట్లకు నిర్వాహకులు కప్‌లు అందజేసి అభినందించారు. అనంతరం కార్పోరేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆటల వలన గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించే గుణం అలవాటవుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లకు కుంగిపోకుండా సమానంగా తీసుకునే అలవాటు ఆటల వలన పెరుగుతుందన్నారు. గెలిచిన వారు గర్వపడకూదదని, ఓడిన వారు చేసిన తప్పిదంను మెరుగు పరుచుకొని మళ్లీ గెలిచేందుకు అంకిత భావంతో సాధన చేయాలని సూచించారు. సురేష్ భౌతికంగా మన మధ్యలో లేకున్నా, అతడి జ్ఞాపకాలు, అతడితో మనం గడిపిన మధురక్షణాలు నిత్యం మనతోనే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, విన్నర్ జట్టు కెప్టెన్ రవీందర్‌రెడ్డి(కార్పోరేటర్), రన్నర్ జట్టు కెప్టెన్ బోగాల అర్జున్, కార్పోరేటర్ శ్రీనాథ్‌రెడ్డి, బిఎమ్మార్ గ్రౌండ్ యజమాని శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు రాజిరెడ్డి, హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదన్ మోహన్, పుర ప్రముఖులు నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, చింతల శ్రీనివాస్, మహేశ్వర్‌రెడ్డి, వివిధ కాలనీలకు చెందిన ప్రతినిధులు పోల వేణుగోపాల్ క్రీడాకారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పెద్ద ఎత్తున సంబరాలు

బేగంబజార్, జనవరి 1 ప్రభాతవార్త: బుధవారం అర్ధరాత్రి పన్నెండు గంటలకు 2022 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2023 సంవత్సరానికి ప్రజలు పెద్ద ఎత్తున్న సంబరాలు చేసుకుని స్వాగతం పలికారు. దీనికి తోడు బస్తీలలోని యువజన సంఘాల ఆధ్వర్యంలో వేధికల వద్ద సౌండ్ బాక్స్‌లను ఏర్పాటు చేసుకుని కలిసి కట్టుగా కేక్‌లను కట్ చేసి నూతన స ంవత్సర శుభాకాంక్షలు తెలుపు కున్నారు.కాగా అయ్యప్పస్వామి మాలలు ధరించిన స్వాములు తమ సన్నిధానంలో అయ్యప్పస్వామి పడి పూజలు చేసి కొత్త సంవత్స రానికి స్వాగతం పలికారు. పురానాపూల్, బేగంబజార్, అప్జల్‌గంజ్, గౌలిగూడ, గోషామహల్, కోఠి, అబిడ్స్, సుల్తాన్‌బజార్, బడిచౌడి, అబిడ్స్, నాంపల్లి తదితర ప్రాంతాలలో అర్ధరాత్రి వేళ్లల్లో వాహనాలుపై ప్రయాణిస్తు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ ఉంతో హుషార్‌గా కనిపించారు.మద్యం అమ్మకాలకు కేక్‌లకు సందడి మారింది.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగరంలోని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందో బస్తును ఏర్పాట్లు చేశారు.అప్జల్‌గంజ్, బేగంబజార్, షాహినాయత్‌గంజ్,అబిడ్స్,మంగళ్‌హాట్,సుల్తాన్‌బజార్ తదితర పోలీస్ స్టేషన్ పరుధులో ప్రత్యేక పోలీసులు పికెట్లు ఏర్పాట్లు చేశారు.పలు వాహనాలను తనిఖీ చేసి సోదాలు చేశారు. ట్రిబుల్ రైడింగ్ వెళ్లిన వారిని అదుపులోకి తీసుకుని చాలన్లు వేశారు. తమ నివాసాల ముందు మహిళలు రంగురంగుల ముగ్గులను వేయడంతోపాటు నూతన సంవత్సరం ముగ్గులను వేశారు.

# నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: ఆదర్శ కిరణం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ, ఆదర్శ మ్యాట్రిమోని 30 సంవత్సరాల వార్షికోత్సవ కార్యక్రమం ఆదివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేత వంగాల బాలరాజ్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ హాజరై ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు, గౌడ హాస్టల్ అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎం.ఎన్.శ్రీనివాసరావు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ విజయభాస్కర్, త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి, అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ గౌడ మహిళా సంఘం అధ్యక్షురాలు గడ్డమీది అనూరాధ, తెలుగు సాహిత్యకళాపీఠం అధినేత చిక్కారామదాసు, గౌడసంఘాల జేఏసీ సలహాదారు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, నూతన గౌడ సంఘం అధ్యక్షుడు ఉడుతల బాలకృష్ణగౌడ్, మ్యారేజ్‌బ్యూరోల జేఏసీ ప్రధాన కార్యదర్శి బూర్రా శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ రాజశేఖర్ బృందం, బైరి రామయ్య, మాస్టార్‌జీ పాటల పూదోట కార్యక్రమాలు అందరిని అలరించాయి.

# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి




టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గన్‌ఫౌండ్రి, జనవరి 1 ప్రభాతవార్త: హైదరాబాద్ జిల్లా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హైదరాబాద్ జిల్లా నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ అన్నారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం టిఎన్‌జిఓ విద్యాశాఖ సంఘం అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్ తన ప్రతినిధి బృందంతో మర్యా ద పూర్వకంగా కలిశారు. ఎస్. ఎం.ముజీబ్‌హుస్సేనీ శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.విక్రమ్‌కుమార్, ఓమర్‌ఖాన్,కె.శ్రీనివాస్,జహం గీర్,వాహెద్,సదానందం, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

గన్‌ఫౌండ్రి,జనవరి 1 ప్రభాతవార్త: నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఆవిష్కరించారు. బిఆర్ఎస్ నాయకులు ప్రదీప్‌కుమార్ అగర్వాల్, దయానంద్, ఎస్.ఎస్ నహీంఉల్లా హుస్సేనీ, ఎం.నరేందర్‌కుమార్, నరేందర్ సాయిబిల్లం పాల్గొన్నారు.



మంత్రి కల్వకుంట్ల తారకరామారావును తెలంగాణ ఉద్యమ నేత,గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్వీమహేందర్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.

బానిసత్వంపైన దళిత జాతులు చేసిన

# ఆత్మగౌరవ యుద్ధమే భీమాకోరేగావ్

వడ్లమూరి ప్రకటన

సైఫాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: బానిసత్వంపైన దళిత జాతులు చేసిన ఆత్మగౌరవ ప్రతిఘటన యుద్ధమే భీమాకోరేగావ్ మహర్ రెజిమెంట్ శౌర్య విజయ్ దివస్ అని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ చెప్పారు. భీమాకోరేగావ్ విజయ్‌దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం హిమాయత్‌నగర్‌లో దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. మహారాష్ట్రలో మనువాద వర్ణ కుల వ్యవస్థ ఆధారంగా దళిత జాతులపైన బానిసలుగా చేసి హంతకపాలన కొనసాగిస్తున్న పీష్వాల దోపిడీ రాజ్యంను 500 మంది మహర్ సైనికులు 25 వేల మంది పీష్వా ఆర్య బ్రాహ్మణ సైన్యంను పూణే సమీపంలోని భీమా నది ఒడ్డున ఉన్న కోరేగాం ప్రాంతంలో జరిగిన యుద్ధంలో చిత్తుగా ఓడించారన్నారు. నిమ్న జాతులకు స్వేచ్ఛా వాయువులు అందించిన మహా యోధులు మహర్ రెంజిమెంట్ వీరులకు ఘనంగా నివాళులు అర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రేటర్ అధ్యక్షుడు మద్దెల ప్రవీణ్‌కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు చిప్ప సుబ్బారావు, దళిత బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్, నాయకులు అర్షల రాజు, ఎస్.రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వాలు పనిచేయాలి

సైఫాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: ప్రజల సంక్షేమం, అభివృద్ధి, రక్షణే ధ్యేయంగా కొత్త ఏడాదిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేయాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రాజేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. గత మూడేళ్ళుగా కరోనా మహమ్మారితో పోరాటం, ఆర్థిక ఇబ్బందులు, నిరుద్యోగ సమస్య, ఇతర ప్రమాదాలు వంటి కారణాలతో దేశ, రాష్ట్ర ప్రజలు ఇబ్బందులకు గురైనారని విచారం వ్యక్తం చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించకుని ఆదివారం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పంపిణి చేసిన సందర్బంగా ఆయన మాట్లాడారు. నూతన సంవత్సరంలో ప్రజలు సఖసంతోషాలతో ఉండాలని, ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కరోనా మహమ్మారిని తరమికోట్టేందకు ప్రజలంతా ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అశోక్, రాజేష్, సనాఉల్లాఖాన్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుభిక్షంగా జీవించాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి



మర్రి రాజశేఖర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బిఆర్ఎస్ నేతలు

కంటోన్మెంట్, జనవరి 1 ప్రభాతవార్త: తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో సుబిక్షంగా జీవించాలని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం పార్లమెంట్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు బోయిన్‌పల్లిలోని సౌజన్య కాలనీలోని ఆయన కార్యాలయానికి కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నేతలు పెద్దాల నరిసింహ్మ,ప్రభాకర్,ప్రవీణ్ యాదవ్,రాజు సింగ్, ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా 'ఉత్తరద్వార దర్శనం' కార్యక్రమం సోమవారం ఉదయం 5 గంటల నుంచి ప్రారంభమవుతుందని ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ జి.మురళీప్రసాద్, ఈవో మూచర్ల దేవనాథం వివరించారు. ఈ సందర్భంగా విష్ణుసహస్ర నామపారాయణాలు కూడా ఉంటాయని, భక్తులు అధిక సంఖ్యలలో పాల్గొని స్వామికృపకు పాత్రులు కావాలని కోరారు.

# దివ్యాంగులకు చేయూత



దివ్యాంగులకు వీల్‌చైర్స్‌ను అందిస్తున్న నాయకులు

మెహిదీపట్నం, జనవరి 1, ప్రభాతవార్త : వీరభద్ర స్వామి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అంబటి క్రాంతి సాగర్ ఆధ్వర్యంలో ఆదివారం గుడిమల్కాపూర్ జాఫర్‌గూడలోని దేవాలయ ప్రాంగణంలో దివ్యాంగులకు వీల్‌చైర్లు, పేదలకు దుప్పట్లు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, స్టేషనరీ సామాగ్రి, అనాధాశ్రమానికి గీజర్‌లతో పాటు చేతికర్రలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బండ్లగూడ మున్సిపల్ డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దేవర కరుణాకర్, బీజేపీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ అమర్‌సింగ్, కాంగ్రెస్ పార్టీ కార్వాన్ ఇన్‌చార్జ్ ఉస్మాన్ బిన్ అల్‌హజ్‌రిలు హాజరై సామాగ్రిని అందజేసి మాట్లాడారు. దివ్యాంగులకు సేవాభావంతో వీరభద్రస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత నందించడం గొప్ప విషయమని కొనియాడారు. ప్రతి ఒక్కరు పేదలకు తమవంతు సహాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. మునుముందు వీరభద్రస్వామి చారిటబుల్ ట్రస్ట్ మరిన్ని సేవాకార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బోడి అశోక్ యాదవ్, అన్నా యాదవ్, బండారి రాధిక, బల్‌వీర్‌సింగ్, పురుషోత్తం సింగ్, సంతోష్ సింగ్, కట్ల అశోక్, శ్రీదర్‌సాగర్, అంబటి శ్రీనివాస్, సందేశ్ యాదవ్‌లతో పాటు వీరభద్రస్వామి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అరవింద్ యాదవ్, పన్నాలాల్, శ్రీనివాస్ చారి, మహేష్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి



1వ వార్డు కడక్‌పుర సిద్ధదాత్రి ఆలయంలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, జనవరి 1 ప్రభాతవార్త: మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజిస్తే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. ఆదివారం 1వ వార్డు కడక్‌పురాలోని శ్రీ సిద్ధ దాత్రి ఆలయ ప్రాంగణంలో శషికుమార్ గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు ఆనంద్ బాబు, ప్రముఖ పారి శ్రామిక వేత్త నరేందర్ రెడ్డి, స్థానిక నాయకులు వరహాకుమార్, పెరుక మహేందర్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న జంపనప్రతాప్**

నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో భాగుండాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని శనివారం అర్ధరాత్రి బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్ వద్ద స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జంపనప్రతాప్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ప్రభుకుమార్ గౌడ్, సభ్యులు సత్య నారాయణ, జగదీశ్, జయరాజ్, సాయిబాబా, నల్లపోచమ్మ ఆలయ ప్రతినిధులు ప్రేమ్‌కుమార్, రామారావ్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

షాద్‌నగర్, జనవరి 1, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ నియోజకవర్గంలో 2022కు విడుకోలు పలుకుతూ 2023కు స్వాగతం పలుకుతూ... నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం సాయంత్రం నుంచే చిన్న పెద్ద అనే తేడా అనే లేకుండా ప్రతి ఒక్కరు న్యూఇయర్ సంబరాలను ప్రారంభించారు. ముఖ్యంగా పట్టణంలోని ప్రతి బేకరి, స్వీట్‌షాపుల్లో అనేక మంది కేక్‌లను తీసుకెళ్లి అర్ధరాత్రి 12 గంటల సమయంలో నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని కేక్‌లు కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సరాల వేడుకలను జరుపుకున్నారు. అదేవిధంగా కొంతమంది యువకులు టపాసులు కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. చాలా మంది మహిళలు అర్ధరాత్రి నుంచే ఇంటి ముందు రంగురంగుల రంగవల్లి ముగ్గులను వేశారు. కొన్ని చోట్ల ప్రత్యేకంగా డీజేలు ఏర్పాటు చేసుకొని నృత్యప్రదర్శనలు చేస్తూ ఎంతో సంతోషంగా నూతన సంవత్సరాల వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరా వేడుకల సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏసీపీ కుషాల్కర్ ప్రత్యేక బందోబస్తులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యావేక్షించారు. ఆదివారం తెల్లవారు జామున నుంచి చాలా మంది ప్రజలు జానంపేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, చౌడమ్మగుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో, శ్రీ శివమారుతి అయ్యప్ప స్వామి దేవాలయం, తదితర దేవాలయల్లో ప్రత్యేక పూజల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల అర్చకులు భక్తులకు అంతా మంచి జరగాలని ఆకాంక్షిస్తూ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : మంత్రి తలసాని



మంత్రి తలసానికి శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు

అడ్డగుట్ట, జనవరి 1 ప్రభాత వార్త: నూతన సంవత్సరంలో ప్రజలంతా పాడిపంటలు, సుఖసంతోషాలతో భాగుండాలని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అకాంక్షించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం నగరంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో మంత్రి తలసానిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ రవిందర్ యాదవ్, ఇండ్రస్టీయల్ కార్పోరేషన్ చైర్మన్ అమరవాధి లక్ష్మినారాయణ, గోపాలపరం, మహంకాలి ఏసీపీలు సుధీర్,రమేశ్, సిఐలు శ్రీనివాస్, ముత్తూయాదవ్, సైదులు, పద్మారావు నగర్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి, మధురా నగర్ బంగారు మైస్మ దేవాలయం చైర్మన్ గుర్రం పవన్‌కుమార్ గౌడ్, మాజీ కార్పోరేటర్ శేషుకుమారి, ఆకులరూప తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం



గాయిత్రీనగర్‌లో నూతనంగా గెలుపొందిన సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేస్తున్న సంజయ్‌రెడ్డి ప్యానల్ సభ్యులు

యూసుఫ్‌గూడ, జనవరి 1 ప్రభాతవార్త : కాలనీల సంక్షేమ సంఘాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అధికారులకు వారధిగా నిలవాలని కార్పొరేటర్ సబీహ్ గౌసుద్దీన్ అన్నారు. ఇటీవల కాలనీలో జరిగిన సంక్షేమ సంఘం ఎన్నికల్లో పి.సంజీయరెడ్డి ప్యానెల్ గెలుపొందటంతో ఆదివారం కాలనీలోని చంద్రాగార్డెన్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ సబీహ్ గౌసుద్దీన్ పాల్గొని ప్రమాణస్వీకారం చేయించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా పి.సంజయరెడ్డి, ఉపాధ్యక్షుడిగా రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా టీ.సంజీవ్, జాయింట్ సెక్రటరీగా నిషాంత్, కోశాధికారిగా వెంకట్‌రావులను ప్రమాణ స్వీకారం చేయించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే దిశగా స్థానిక ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ప్రజలకు సంక్షేమ సంఘం నాయకులు అన్నివేళల అందుబాటులో ఉండాలని సూచించారు. పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేకూరి హనుమంతు నాయుడు, బిక్షపతి గౌడ్, శ్రీనివాసరావు, విఠల్‌రెడ్డి, రోణంకి జగన్నాథం, కొండల్‌రెడ్డి, కొండమ్ శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో టియుడబ్ల్యూజే143 పాత్ర మరువలేనిది

**మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ప్లానింగ్ కమిషన్ డిప్యూటి చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్**

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 1, ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యమంలో టియుడబ్ల్యూజె 143 పాత్ర మరువలేనిదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ప్లానింగ్ కమీషన్ డిప్యూటి చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్‌లు పేర్కొన్నారు. ఆదివారం ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా టూరిజం శాఖ, అబ్కారి క్రీడాశాఖా మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, ప్లానింగ్ కమీషన్ డిప్యూటీ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్‌ను జర్నలిస్టు యూనియన్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బి.వెకంటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అదేవిధంగా తెలంగాన ఉద్యమంలో టియుడబ్ల్యూజె 143 చురుకైన పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేశారని తెలిపారు. అనంతరం వినోద్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నిర్మాణం కోసం జర్నలిస్టులు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.

## టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

షాబాద్, జనవరి 1, ప్రభాతవార్త : నూతన సంవత్సరం సందర్బంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారథి, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా 2023నూతన సంవత్సర కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్‌ను పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పల్గుట్ట జనార్ధన్‌రెడ్డి, సున్నపు వసంతం, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, గౌండ్ల నర్సింలుగౌడ్, నరెడ్లగూడెం జంగయ్య, గౌరీశ్వర్, హైతాబాద్ ఉపసర్పంచ్ చంద్రరెడ్డి, కావలి శ్రీరాములు, కుమార్, ఆకుల శ్రీకాంత్, నవాబుపేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్, ఆంజనేయులు, సత్యం, అత్తెల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆంజనేయస్వామి దేవాలయం క్యాలెండర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: వివేకనగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం అర్చకులు బుగ్గా లక్ష్మీపతిశర్మ గుణించబడిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఆలయంలో జరిగింది. ఈ క్యాలెండర్‌ను ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ జి.మురళీప్రసాద్, ఈవో మూచర్ల దేవనాథం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయం అర్చకులు కందాళ వెంకటాద్రి, జి.పురుషోత్తమచారి, కాందూరి కృష్ణమూర్తి, ఎస్‌బివిఎన్.ఆచార్యులు, కమిటీ సభ్యులు డాక్టర్ టి.రామకృష్ణ, మురికి గణేష్ , పద్మ బాసాని, రమణ తదితరులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం బుగ్గాలక్ష్మీపతి శర్మ క్యాలెండర్‌ను వెలుగులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు.

# గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

అడ్డగుట్ట, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అడ్డగుట్ట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంట రాజుసాగర్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సుందర్ రాజన్‌కు శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు అనంత క్రిష్ణరావ్, భూపతి హరి పాల్గొన్నారు.

# వికలాంగులకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటుకు కృషి చేయాలి

**గవర్నర్‌ను కోరిన కొల్లి నాగేశ్వరరావు**



గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను కలిసిన అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: వికలాంగులకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటుకు కృషి చేయాలని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గవర్నర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. వికలాంగుల సమస్యల పరిష్కారానికి కమిషన్ ఏర్పాటు తప్పనిసరి అని అన్నారు. వికలాంగులకు రూ.10వేలు పెన్షన్, రూ.10 లక్షల రుణాలు, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. గవర్నర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమాభివృద్ధికి ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు సుచీర్, సుధీర్‌రాయుడు తదితరులున్నారు.

# ఎంతో గొప్ప గ్రంథం '86 వసంతాల తెలుగు సినిమా'

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: 86 వసంతాల తెలుగు సినిమా' పుస్తకం తెలుగు సినిమా పరిశ్రమకు ఎన్‌సైక్లోపీడియాగా ఉపయోగపడుతుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. 86 వసంతాల తెలుగు సినిమా' పేరుతో ఫిలిం ఎనలిటికల్ అండ్ అప్రిసియేషన్ సొసైటీ (ఫాస్) అధినేత, సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు రచించిన పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు అందించే కార్యక్రమం ఆదివారం జరిగింది. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆవిష్కరించి అనంతరం ప్రసంగించారు. తెలుగు సినిమా చరిత్రను ధర్మారావు, చక్కగా విశదీకరించి, తెలుగు సినిమా సేవలో మరో అడుగు ముందుకేశారన్నారు.

## దోమల బెడదతో ప్రజల ఇక్కట్లు..

# పొంచి ఉన్న రోగాలు

### పట్టించుకోని అధికారులు.. చర్యలు శూన్యం

ఘట్‌కేసర్, జనవరి 1, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలంలో దోమల బెడద తీవ్రరూపం దాల్చింది. దోమల సమస్యలో పలు గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సాయంత్రం అయితే చాలు బయట ఉండలేని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూసి కాలుష్యం, పారిశుద్యం లోపంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అసలే చలికాలం కావడంతో జనాలకు దోమల బెడద కంటికి నిద్రలేకుండా చేస్తున్నది. మూసీ మురికి నీటితో నిండిన చెరువులు, నారాయణరావుచానల్ పరిసర గ్రామాల్లో సమస్య అధికంగా ఉంది. లక్ష్మీనారాయణచెరువు, ఎరుమల్లెవాగులో గుర్రపు డెక్క ఆకు పేరుకుపోగా దోమల సంఖ్య పెరిగిపోతుంది. లక్ష్మినారాయణచెరువు, నాడెంచెరువు, కుమ్మరికుంట చెరువుల్లో మురికి నీటి కారణంగా దోమల ప్రభావం అధికంగా ఉంది. కాలుష్యపు జలాలతో వరిపంటలు పండిస్తున్న గ్రామాల్లో దోమల తీవ్రత పెరుగుతున్నది. అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా దోమల సమస్యపై చర్యలు తీసుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పలు గ్రామాల్లో గ్రామం చివరన డ్రైనేజీ నీటితో పెద్ద మురికి కుంటలు ఏర్పడి దోమలకు ఆవాసంగా మారుతుంది. గ్రామాల్లో పారిశుద్య చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీ సిబ్బంది చెబుతున్నా దోమల సమస్యకు మాత్రం పరిష్కారం దొరకడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫాకింగ్ యంత్రాలు కొన్ని పంచాయతీల్లో ఉన్నప్పటికి నిర్వహణ లేక మూలన పడేశారు. గ్రామాలు, కాలనీల్లో ఫాకింగ్ చేస్తున్నామని గ్రామ సభలో చెబుతున్న ఆచరణలో మాత్రం కనిపించడం లేదు. ఘట్‌కేసర్, శివారెడ్డిగూడ, చౌదరిగూడ, సాదత్‌ఆలీగూడ, మక్తా, ఘణాపూర్, వెంకటాపూర్, తెనుగూడెం, చందుపట్లగూడ, బొక్కోనిగూడ, లింగాపూర్, ఫకీర్‌టెక్యా, ఎన్ఎఫ్‌సీ నగర్, కొండాపూర్, మర్రిపల్లిగూడ గ్రామాల్లో దోమల బెడద ఎక్కువై జనాలు రోగాల భారిన పడుతున్నారు. **దోమలతో పొంచి ఉన్న రోగాలు..** అనాఫిలిస్ దోమ కాటుతో మలేరియా, చలి, వణుకుతో కూడిన జ్వరం వస్తుంది. దోమ కాటుతో పలువురు డెంగీ జ్వరం సోకి విషమంగా మారి మరణించిన సందర్భాలు ఉన్నాయి. దోమల విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నా గ్రామాల్లో ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. మురుగుగుంతలు, కంపచెట్లు, పిచ్చిమొక్కలు, నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమలు నివాసం ఏర్పరచుకుంటున్నాయి. గుడ్డు లార్వా ప్యూపా వృద్ధి చెంది దోమగా మారి ప్రజల రక్తాన్ని పీల్చుతున్నాయి. ఘట్‌కేసర్ మున్సిపల్‌లో గతంలో నీటి కుంటల్లో ఆయిల్ బాల్స్ వేసినప్పటికి దోమలు తగ్గడం లేదు. ఇకనైనా అధికారులు స్పందించి దోమల సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఈసమస్యలపై ఘట్‌కేసర్ ఎంపిఓ నందకిషోర్‌ను సంప్రదించగా దోమల సమస్యపై ఏమి చేయలేయని పేర్కొన్నారు. ఫాకింగ్ యంత్రాలతో పొగ పిచికారి చేసినా దోమలు నివారిస్తామని చెప్పలేమని, ప్రజలు ఇంటి పరిసరాలను శుభ్రంగా చేసుకోవాలని సూచించారు.

## వయోవృద్ధులకు చేతి కర్రల పంపిణీ

శంకర్‌పల్లి, జనవరి 1, ప్రభాతవార్త : మానవ సేవే మాధవ సేవ అంటూ సేవా దృక్పథంతో ముందుకు వెళ్తున్న సేవా శ్రీలి, యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శంకర్‌పల్లి మండల ఉపాధ్యక్షులు మచ్చనగారి రాఘవేందర్‌రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం మహాలింగాపురం గ్రామంలోని 100మంది వయోవృద్ధులకు, వికలాంగులకు తనవంతు సహాయంగా చేతి కర్రలను అందజేయడం జరిగింది.

## మాల్‌లో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మె ఆవిష్కరణ

యాచారం, జనవరి 1 ప్రభాతవార్త : మండలంలోని మాల్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చిన్నోళ్ల యాదయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెను ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము మహేష్ మాదిగ జెండా దిమ్మెను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమార్పీఎస్‌ను మరింత బలోపేతం చేపట్టేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్లు బోడ కృష్ణ, కావేరి కృష్ణ, కంబాలపల్లి సాయిలు, సిద్దాపురం శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మూలి మహేష్, ఉపాధ్యక్షులు మంద లింగం, కిషాన్‌పల్లి అధ్యక్షులు లింగం, నల్లవెల్లి జంగయ్య, జాపాల జంగయ్య, చిన్నోళ్ల యాదయ్య, జైతరం వినోద్, నల్లోల్ల మల్లయ్య, మదార్, రమేష్, కృష్ణ, చంద్రయ్య, లింగం, జంగయ్య, శివ, పెంటయ్య, పవన్, అంజి, శేఖర్ పాల్గొన్నారు.

# ఆలయంలో ప్రత్యేక పూజలు

యాచారం, జనవరి 1 ప్రభాతవార్త : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో గల ఎల్లమ్మ దేవాలయాన్ని మాజీ సర్పంచ్ రాజునాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి స్వంత నిధులతో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక చర్చిలో ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ఇటీవల జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తన స్వంత నిధులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఫాస్టర్లు ఆయనను ఆశీర్వదించారు. అదే విధంగా గతంలో రాజునాయక్ రూ. 88 వేల వ్యయంతో ఫాస్టర్ ఉండేందుకు వీలుగా భవన నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా క్రిస్మస్ రోజున స్వంత ఖర్చులతో బహుమతులు అందజేసిన ఉపసర్పంచ్ గోవర్ధన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన గడ్డం సుధాకర్‌ను పరామర్శించారు. పూర్తిగా కోలుకునే వరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండాపురం శ్రీశైలం, నిట్టి బీరప్ప, వార్డు సభ్యులు గడ్డం దయాకర్, ఎమార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు యంజాల చంద్రకాంత్, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మూలి విష్ణు, కందికంటి రాందాసు, యంజాల యాదయ్య, ముచర్ల జంగయ్య, యంజాల వెంకటేష్, బైండ్ల శ్రీహరి, కాళ్ల జంగయ్య, యంజాల రాములు, జంగయ్య, బాలరాజు, గడ్డం ప్రభాకర్, మూలి అనిల్, మస్కు మహేందర్, ఇంజమల్ల లక్ష్మణ్, మూలి పవన్, ముచర్ల రాకేష్, మూలి రాకేష్, భరత్, చింటు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడంలోనే మహా ఆనందం

ఆమనగల్లు, జనవరి 1, ప్రభాతవార్త: అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంతో విలువైనదని లయన్స్‌క్లబ్ ప్రతినిధులు అన్నారు. పేదల ఆకలి తీర్చడంలోనే మహానందం కల్గి ఉంటుందని వారు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో మీల్స్ అండ్ వీల్స్ అన్నదానం చేపట్టారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధి అర్ధం మనోహర్ జన్మదినం పురష్కరించుకుని లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగానే పేదలకు మధ్యాహ్న భోజనం అందించారు. కార్యక్రమాన్ని క్లబ్ కోశాధికారి కొండల్‌రెడ్డి ప్రారంభించగా, ఫాస్టు రీజియన్ చైర్మన్ చంద్రశేఖర్, జిల్లా చైర్మన్ నటరాజ్ యాదయ్యగుప్త, జూలూరి రమేశ్, ఎంగలి బాలకృష్ణ, వి. రాములుయాదవ్, ఏలె శివకుమార్, వీరబొమ్మ రాంమోహన్, పిఆర్ఓ పాష ఉన్నారు.

## చిక్కడపల్లి శ్రీవారి ఆలయాన్ని దర్శించుకున్న ఎంపి డాక్టర్ లక్ష్మణ్



చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: మరో తిరుమలలా వెలుగొందుతున్న చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఆదివారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ సెల్‌జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి, బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జ్ జి.భరత్‌గౌడ్ ఉన్నారు. స్వామివారి సన్నిదిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు స్వామివారి శేషవస్త్రాలను, తీర్థప్రసాదాలను అందించారు.

# నేడు రాజేంద్రనగర్‌లో విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 2వ తేదీ సోమవారం 10 నుంచి సాయంత్రం 3 గంటలు వరకు బుద్వేల్ భగత్ గూడ,జన చైతన్య ఫేస్1, ఫేస్ రెండు, మూడు,మయూరి విల్లా,గోల్డెన్ హైటల్స్ కాలనీ, చింతల్‌మెట్,ఎంఎం పహాడి, సెట్విన్,జలాల్ బాబా నగర్,ఇమాద్ నగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీరు హ్యాపీ రామ్ తెలిపారు.కాగా గగన్ పహాడ్ సబ్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడ,రాజీవ్ గృహకల్ప బృందవన్ కాలనీ, వాంబే కాలనీ,హౌసింగ్ బోర్డు కాలనీ, కాటేదన్ సబ్‌స్టేషన్ పరిధిలోని రోషన్ కాలనీ,సైఫ్ కాలనీ, అక్బర్ కాలనీ, శ్యామ్ కాలనీ బస్తీలలో ఈ నెల 2వ తేదీ మధ్యాహ్నం 3 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరా ఉండదని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీరు జుబేరుద్దీన్ తెలిపారు.

**BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL-II,1st Floor, Triveni complex, Abids, Hyderabad.**
**O.A.NO. 457 OF 2022**

Between :
Bank of India, S.R.Nagar Branch, S.R. Nagar, Hyderabad ..... **Applicant**
**AND**
M/s K.S.DRILL TECH and another ..... **Defendants**

**To**
1. M/s K.S.DRILL TECH, Rep. by its Proprietor Mrs.Jyothi Nelapatla, Plot No.22, Sri Lakshmi Enclave, Dammaiguda, Kesara Mandal, Medchal-Malkajgiri District, Telangana – 500083.
2. Mrs.Jyothi Nelapatla,W/o Mr.Lakshmi Kiran B, R/o Flat No.402, Aditya Palace, Lake View Residency Colony, Kapra, Medchal-Malkajgiri District, Telangana – 500094.Proprietor of M/s K.S.Drill Tech.

Whereas, OA No.457/2022 was listed before the Registrar on 13-12-2022. Whereas, this Ho319(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.83,93,366/-. (Application along with copies of documents etc., annexed). In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar on **31-01-2023** at **10.30A.M.**, failing which the application shall be heard and decided in your absence. Given under my hand and seal of the Tribunal on this **31-12-2022**
**Signature of the Officer Authorized to issue summons**

**REGISTRAR**
**DEBTS RECOVERY TRIBUNA-II**
**1st FLOOR, TRIVENI COMPLEX**
**ABIDS, HYDERABAD.**

